రెండు:— ఇవన్నీ పూల పరిమళాలు కావూ! మనమూ పువ్వులమే. గడ్డి పూవులు. అయోమయంగా అంతు తెలియని సుఖానుభూతుల్ని కలిగించే పవనతరంగ తరళితాలు, ఈ పరిమళాలు మనవి మాల్యం కావు.

మూడు:— నిజం. ఒక్కసారి మనస్సు వివశమయ్యే సౌరభ విన్యాసం ఇది మనది కానే కాదు.

నాలుగు:— అటు చూడండి. ఆ కనపడే దివరే! ఆపపన్నని రంగుసైన తెల్లని కోసులు చీరిన చిన్న ఆకారం. పొంకమైన రేకులు. పసివాడు పెదవులు కదిపినట్లే రేకులు విప్పుతోంది.

మల్లిక:— నేనే నమ్మా. నా పేరు మల్లి. అతి పేద పేరు. ఆమని భూమి పై విరిసింది. దూరంగా కోయిల కూత. పన్నని సుఖాలు శోభించే పూల చిఱునవ్వులతో నచ్చి సౌందర్యాన్ని పెంపొందించే మామిడి చెట్లు. ఈ సృష్టి సంపదను చూస్తూ నా గుండె పులకరించింది. నేనూ నా చిన్న ఒకరుల్ని విప్పి యిటు పరుగెత్తుకు వచ్చాను. ఆమని నా తనువుకే వికాసాన్ని కల్పించిన సాధని. అవిడ పూజ నేనూ చెయ్యవచ్చును కాదూ!

(కారుపన్నని ముదురాకుల మధ్య దాగిన గులాబి ఈ పాటలు విన్నది. ఆకుల తెరల్ని ఆటూ ఇటూ తోసింది. అవిడ పెదవి విప్పితే రాజీల్యపు స్నిగ్ధ నలు దిక్కులూ అల్లుకునే శోభ!)

గులాబి:— పిచ్చి మల్లికా! కాలమైపోయినదాన్ని. నా జీవన సంధ్యలో ఆమని వస్తున్న దని వింటున్నాను. ఆ వినువీధి నాలోనిరాగానికి మరింత అరుణ వర్ణాన్ని కూరుస్తున్నది, పసిదానివి. ఇకముందు కాలమంతా నీదే. ఆచల్లని తల్లికైన పూజా ప్రక్రియలలో పౌరోహిత్యమంతా నీదే!!

మల్లిక:— నీ అందం సృష్టికే ఎటువంటి అలంకారం లల్లీ! మన్ను మా అందరి ముందూ నిలచి ఆమని పూజ సాగించవెందుకు? సృష్టి గుండెల్లో హాయిని చేసే యీ చల్లని వేళ నీ జీవన సాధ్యావేళ ఎలా అవుతున్నది?

గులాబి:— పూజ నేనూ చేస్తాను మల్లికా. కాని సాధ్యాన్యనీది. నారాజీల్యం చలి వెళ్లో నే. ఆటు మాడు. చెట్టు చెట్టునా పెండి పలుకుల్లా మెరిసే మామిడి పూత. కోయిల గొంతుక కసటుడనం కలిగించే మహాద్ధిని ఆ అదృష్టనిధులే నిర్వర్తించేది. ఈ చట్టూ పరవశించే గడ్డిపూలకూడా ఆమనిరాక కొఱకు ఎంత నిరీక్షణ!

గడ్డి పూవులన్నీ:— సర్గా చెప్పావ్. మాకోసం ఒక్కసారి గొంతెత్తి పిలవండి. మా అల్పత్వాన్ని మన్నించి మేం పిలిస్తే ఆవిడ రాదేమో!